## పరిశ్రమల స్థాపనలో సరికొత్త విప్లవం

# టీఎస్ఐపాస్

- మంత్రి పువ్వాడ, కలెక్టర్ వీపీ గౌతమ్, ప్రజాప్రతినిధుల సహకారంతో జెట్ స్పీడ్‌తో తెలంగాణ పారిశ్రామిక ప్రగతి
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రపంచ స్థాయిలో తెలంగాణకు అత్యుత్తమ ర్యాంకు
- జిల్లాలో రూ.1300 కోట్ల పెట్టుబడులతో 925 యూనిట్లకు అనుమతులు
- 11వేల మందికి ఉపాధి అవకాశాలు
- కెరటం న్యూస్‌తో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం అజయ్‌కుమార్



4వ పేజీలో..

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
బుధవారం 09, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## వృత్తిదారులను ఆదుకున్న

# బీఆర్ఎస్ ప్రభుత్వం

- ప్రతి నెలా నియోజకవర్గంలో 300 మందికి పంపిణీ
- చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, కెరటం న్యూస్

వృత్తిదారులకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి వంద శాతం సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు అందిస్తున్నదని, ఇకపై నియోజకవర్గానికి 300 మందికి చొప్పున ప్రతి నెలా పంపిణీ చేయనున్నామని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రం వీడీఓస్ కాలనిలోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ అధికారి జ్యోతి అధ్వర్యంలో బిసి కుల వృత్తిదారులకు రూ.లక్ష సాయం పథకాన్ని మంత్రి పువ్వాడ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఎఎంసీ చైర్మన్ దొరేపల్లి శ్వేత, సిటీ లైబ్రరీ చైర్మన్ ఆశ్రీఫ్ ఆయా డివిజన్ల కార్పొరేటర్ ల చేతుల మీదుగా రూ.లక్ష చెక్కును పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంత మిగతా 2లో..

## మాయల పకీరు

# మాటలు నమ్మొద్దు

- వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితం
- పదికి పది సీట్లు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

సీఎం కేసీఆర్ మాయల పకీరు అని ఆయన మాటలను రాష్ట్ర ప్రజలు ఎవరూ నమ్మడం లేదని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ ను ఫాం హౌస్‌కే పరిమితం చేసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఎన్ని పథకాలు ఇచ్చిన ఓటమి తప్పదని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూరల్ మండలం సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గంలోని బీఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పొంగులేటి పార్టీ కుండువాలు కప్పి వారిని కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభను ఉద్దేశించి పొంగులేటి మాట్లాడుతూ... తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, దాని వలన లబ్ధిపొందింది కేసీఆర్ ఫ్యామీలి అన్నారు. ఇతర దేశాల్లో విపరీతంగా నల్లదనం దాచుకున్న చరిత్ర కేసీఆర్ ఫ్యామీలికి ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఖమ్మంలో జరిగిన రాహూల్?గాంధీ సభకు అత్యధికంగా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు వచ్చి విజయవంతం చేశారన్నారు. పాలేరు మిగతా 2లో..



## విద్యార్థి సంఘాలపై నిర్బంధం

# హక్కులను హరించడమే

2వ పేజీలో..

- విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలి
- విద్యార్థి హక్కుల కోసమే విద్యార్థి సంఘాల పోరాటాలు
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలి
- 5 వేలు 574 కోట్ల పిజ్ రీయంబర్స్‌మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని..
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ ప్రదర్శన
- కలెక్టరేట్ దిగ్బంధనం అడ్డుకున్న పోలీసులు ఉద్రిక్తత
- రోడ్డుపై బైటాయించిన విద్యార్థులు..



## నర్సరీ చట్టం నిబంధనలు

# పాటించకపోతే కఠిన చర్యలు

- ఉద్యాన శాఖ, హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ పీవీ.భాగ్యలక్ష్మీ

2వ పేజీలో..

# మాయల పకీరు మాటలు నమ్మొద్దు



(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ పార్టీ ఖిల్లా అన్నారు. జిల్లాలో గ్రూపలకతీతంగా ప్రతి కార్యకర్త పనిచేసి విజయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. హస్తం గుర్తు పేదలకు సంక్షేమాన్ని గుర్తు చేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలన్న, రాజన్న పాలన రావాలన్న కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సాధ్యమౌతుందన్నారు. పదికి పది సీట్లు సాధించి రాష్ట్ర పార్టీకి బహుమతిగా ఇవ్వాలన్నారు. రాబోవు రోజుల్లో తాను, భట్టివిక్రమార్క, రేణుకాచౌదరి, సంభాని, ఇతర సీనియర్ నేతలమంతా ఒకే వేదిక నుంచి కార్యకర్తలకు సలహాలు, సూచనలు చేస్తామని అన్నారు. తమ పార్టీ అభ్యర్థులెవరైన అంతీమంగా గెలుపుకోసమే పనిచేయాలన్నారు. కొత్త పాత అనే తేడా లేకుండా అందరూ కలుపుకుని పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, రామ సహాయం నరేష్ రెడ్డి, బొర్రా రాజశేఖర్, మువ్వా విజయబాబు, తుళ్ళూరి బ్రహ్మయ్య, రామ సహాయం మాధవి రెడ్డి, పాలేరు నియోజక వర్గ నాయకులు చావా శివరామకృష్ణ, టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వర రావు, యూత్ కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి చరణ్ రెడ్డి, మద్ది శ్రీనివాసరెడ్డి, బెల్లం శ్రీను, హరినాధ్ బాబు, కొప్పుల అశోక్, కన్నేటి వెంకన్న, కళ్లెం వెంకట రెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్ , కొప్పుల చంద్రశేఖర్, మట్టే గురవయ్య తదితరులు ఉన్నారు.

## నర్సరీ చట్టం నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

ఎస్‌కే.ఖలీల్ పాషా, కెరటం న్యూస్ ప్రతినిధి

ఉద్యాన నర్సరీ చట్టం 2017 ప్రకారం నర్సరీ యజమానులు నర్సరీల నిర్వహణ, కల్తీ రహిత మిరప నారు సరఫరా వంటి నియమ నిబంధనలు పాటించాలని ఉద్యాన శాఖ, హైదరాబాద్ డిప్యూటీ డైరక్టర్ పి.వి. భాగ్య లక్ష్మీ తెలిపారు. మంగళవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా కూసుమంచి మండలంలోని మిరప నర్సరీలను తనిఖీ చేశారు. ఈ పర్యటనలో ఉద్యాన సహాయ సంచాలకులు, హైదరాబాద్ సువర్ణ వారితో కలిసి ఖమ్మం జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారిణి జి.అనసూయ, ఉద్యాన అధికారులు పాల్గొన్నారు. కూసుమంచి మండలంలోని ధర్మా తండా, కేశవాపురం, చేగొమ్మ క్రాస్ రోడ్ మిరప నర్సరీలను తనఖీ చేసి, నర్సరీ యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నాణ్యమైన మిరప నారు పెంచటడంలో మేళకువలు, నారు ఎదుగుదలలో ఎటువంటి మందులు వాడాలి. నారు విక్రమ సమయ ములో రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వడం వంటి జాగ్రత్తలను వివరించారు. అలాగే ఎట్టిపరిస్థితులలో కల్తీ నారు పెంచవద్దని, ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే వాడాలని, రైతులకు కరు అమ్మవద్దని హెచ్చరించారు. ఈ తనిఖీలో భాగంగా ఎదుట రేట్ల పట్టిక తెలియజేసి వివరములను ఉంచాలని, రిజిష్టర్లు విధిగా కలిగివుండాలని తెలిపారు. లైసెన్సు లేకుండా మిరప నారు పెంచినట్లైతే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో మిరప మరియు కూరగాయ నారు పెంచి, రైతులకు విక్రయించడం చట్టరిత్యా నేరం. అటువంటి వారి దగ్గర రైతులు నారుకోని మోసపోవద్దని సూచించినారు. తరువాత చెగొమ్మ గ్రామం నందు గల ఉద్యాన నర్సరీని సందర్శించి, 10,000 వివిధ రకాల నాణ్యమైన మామిడి అంటు మొక్కలను వెంటనే రైతులకు అమ్మవలసినదిగా, అదే విధంగా నర్సరీలో ఉన్న 8,000 వెదురు మొక్కను రైతుల బ్లాక్ ప్లాంటేషన్ మరియు గట్లపై నాటుకోనుటకు ఉచితంగా అందజేయ వలసినదిగా ఆదేశించినారు. తదనంతరం ఉద్యాన శాఖ కార్యాలములో ఉద్యాన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

## మున్నేరు వరద బాధితునికి ఖమ్మం అగ్రి ఎంప్లాయిస్ ఆర్థిక సాయం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఇటీవల కురిసిన వర్షాలకు మున్నేరు ప్రవాహానికి ఇల్లు మునిగిపోయిన అగ్రి ఎంప్లాయిస్ సభ్యుడైనటువంటి కనకారావుకి ఖమ్మం అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆర్థిక సాయం చేసి చేయూతను అందించింది. దాదాపు వారం రోజులపాటు ఇల్లంతా మున్నేరు వరద నీటి లో మునిగి నిలువ నీడ లేక అష్టకష్టలు పడిన కనకారావు పరిస్థితిని చూసి తమ సభ్యుడి కుటుంబాన్ని ఆదుకోవాలన్న మంచి ఆశయంతో అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుజ్జ అనిల్, పోటు శ్రీధర్, వారి అసోసియేషన్ సభ్యుల సమక్షంలో రూ.22 000 ఆర్థిక సహాయా న్ని అందించడం జరి గింది. అదేవిధంగా అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున భరోసా ఇవ్వటం జరి గింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అగ్రి ఎంప్లా యిస్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శి గుజ్జ అనిల్, మిరియాల సంపత్, పోటు శ్రీధర్, హరికృష్ణ, ఉపేందర్, సుధాకర్, కార్యవర్గ సభ్యులందరూ కనకారావు ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారికి మనోధైర్యాన్ని కల్పించినారు. అదేవిధంగా అసోసియేషన్ అధ్యక్షులు గుజ్జ అనిల్ మాట్లాడుతూ అగ్రి ఎంప్లాయిస్ అందరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.





## వృత్తిదారులను ఆదుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)

అభివృద్ధి, పేదల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఎప్పుడైనా చూసారా చెప్పాలన్నారు. ఇప్పటి వరకు పాలించిన అనేక ప్రభుత్వాలు సంక్షేమంలో కేవలం కంటి తుడుపు చర్యలకే పరిమితం అయ్యారని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు విరివిగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నారని అన్నారు. కుల వృత్తులకు రుణాలు అందచేసి వారి పనిముట్లు కొనుగోలు చేసుకోవడానికి సహాయ పడాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.లక్ష ఆర్థిక సాయంను అర్హులకు అందిస్తున్నామని వివరించారు. నియోజకవర్గానికి 300 చొప్పున ప్రతి నెల ఇవ్వనున్నట్లు చెప్పారు. అర్హులైన మొత్తం 14808 మందిని అధికారు లు గుర్తించారని వారందరికీ పంపిణి చేస్తామన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఇచ్చే ఈ రుణాలు లబ్ధిదారులు తమ వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని కోరారు. ప్రతి నెలా ఇదే సమయంలో ఈ రుణాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నరు. నిరుపేదలకు, సొంత గృహాలు లేని వారి కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గృహలక్ష్మి పథకం తీసుకొచ్చారని, ఈ పథకం కోసం జిల్లాలో ప్రతి తహసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి గృహలక్ష్మి క్రింద 3 వేల ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1100 మంది లబ్ధిదారులకు దళిత బంధు పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వాటిని సైతం అర్హులైన దళితులకు అతి త్వరలోనే పంపిణి చేస్తామన్నారు.

## విద్యార్థి సంఘాలపై నిర్బంధం హక్కులను హరించడమే

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలను అనుమతి లేకుండా రాకూడదని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దేవసేన ఆదేశాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చర్ పోస్టులు భర్తీ చేయాలని మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే ప్రవేశపెట్టాలని రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ 5,574 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వివి వెంకటయ్యపాలెం ప్రధాన కోడల నుండి ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనగా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయాన్ని దిగ్బంధనం చేసి లోపలికి పోవాలని ప్రయత్నించగా అక్కడికి భారీగా చేరుకున్న పోలీసులు విద్యార్థులు అడ్డుకోవడంతో విద్యార్థులు కలెక్టోరేట్ ముందు రోడ్డుపై బేటాయించి ఆందోళన నిర్వహించారు ఈ ఆందోళన సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ మన ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాము భారత రాజ్యాంగంనీకి అనుగుణంగా పనిచేయవలసిన పాలకులు పౌర హక్కులకు భంగం కలిగిస్తున్నారన్నారు విద్యార్థి సమస్యలను వెలికి తీసేదే విద్యార్థి సంఘాలు విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలను అనుమతించబోమంటే విద్యార్థి హక్కులను కాలరాయటమే అన్నారు ప్రభుత్వం విద్యా సంస్థల సమస్యలను పరిష్కారానికి నోచుకో పోవడం లేదని సమస్యలు పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఆందోళన చేయకూడదని కక్షపూరితంగానే ఇటువంటి ఆదేశాలుస్తున్నారన్నారు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర విద్యార్థి సంఘాలు లేకపోతే తెలంగాణ ఉద్యమం లేదన్నారు ఆనాటి ఆంధ్ర పాలకులు విద్యార్థి సంఘాల నిర్బంధించే లాంటి ఆదేశాలు ఇవ్వలేదన్నారు విద్యా సంస్థలకు వెళ్లే విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం కోసం ఎవరి అనుమతులు అవసరం లేదన్నారు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలో రెగ్యులర్ అధ్యాపకులు లేక కాంట్రాక్టు గెస్ట్ లెక్చరర్స్‌తో విద్య బోధన జరుగుతుందని ఖాళీగా ఉన్న లెక్చరర్స్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని మధ్యాహ్న భోజన పథకం జూనియర్ కళాశాలలో అమలు చేయాల్సిందేనని అన్నారు గత ఐదు సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు 5,574 కోట్ల పీజీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ బకాయిలు ఉన్న ప్రభుత్వం ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో పేద వర్గాలను విద్యకు దూరం చేసే కుట్రలో భాగంగానే ఈ బకాయిలను విడుదల చేయడం లేదన్నారు. హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మడుపల్లి లక్ష్మణ్ జిల్లా ఉపాధ్యక్షులు నాగులు మేర శివ ఉజ్వల్ మలుసుర్ నరేష్ వెంకటేష్ గోపి సాయి నరేందర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో శక్తివంతమైన ఆయుధం

# చదువు ఒక్కటే..

- ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ప్రయోజకులు కావాలి
- చదువుకునే విద్యార్థులకు మా కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుంది
- పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కుమార్తె దీప్తి



వనం నాగయ్య, కెరటం న్యూస్

ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువు ఒకటేనని అందుకోసం విద్యార్థిని విద్యార్థులు నిరంతరం కష్టపడి విద్యను అభ్యసించి మంచి ప్రయోజకులు కావాలని పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి కుమార్తె దీప్తి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని రాజారం పైనంపల్లి జూపెడ బచ్చోడు తండా బచ్చోడు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థిని విద్యార్థులకు కందాల ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ప్లేట్లు క్లాసులు ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మట్టిలో మాణిక్యం లాంటి విద్యార్థులు ఉన్నారని సరైన పద్ధతిలో వారిని ప్రోత్సహిస్తే మంచి ఉపయోగకులై ఉన్నత స్థానాల్లో ఉంటారని ఆలోచనతో నాన్నగారు విద్యకు ఎక్కువ ప్రోత్సాహాన్నిస్తూ ఎంతోమందిని పేద విద్యార్థులను చదివిస్తున్నారని తెలిపారు రాజకీయాలకు రాకముందే విద్యాభివృద్ధికి మా కుటుంబ సభ్యులు పాడబడుతున్నారని గుర్తు చేశారు 2007 సంవత్సరం నుండి పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరియు అంగన్వాడి కేంద్రాలలో ప్లేట్లు గ్లాసులు అందించామని గతాన్ని గుర్తు చేశారు. విద్యార్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ ఉపాధ్యాయులు ఉంటారని కొందరు తెలియక ప్రైవేటు పాఠశాల వ్యామోహంతో వేలాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపించడం లేదని తల్లిదండ్రులు ఇది గుర్తించి ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉంటారని తెలుసుకోవాలని అన్నారు పాఠశాలలోనే ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైన పద్ధతిలో సూచనలు అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉంటే తాను చదువుకున్న పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిన వాళ్ళవుతారని అన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదివిన వారు అనేకమంది శాస్త్రవేత్తలు రాజకీయ నాయకులు అయ్యారని గుర్తు చేశారు. తన తండ్రి శాసనసభ్యులుగా ఎన్నికైన తరువాత నాలుగు మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను తెలుసుకునేందుకు క్యాంపు కార్యాలయంలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి తాను శక్తి వంచన లేకుండా ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాడని తెలిపారు. తాను ఈ గ్రామాల్లో పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు చూపిస్తున్న ఆప్యాయత అనురాగాలు మా కుటుంబ సభ్యుల ను కలుసుకున్నట్లు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడమంగీలాల్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వేదన సర్పంచులు బోడ మంచా నాయక్ భాష బోయిన శైలజ టిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి రాజారం గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్ రాజారం గ్రామ సర్పంచ్ బాణాల మధుసూదన్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు ధారావత్ శంకర్ నాయక్ కందాల చంద్రారెడ్డి వేల్పుల మల్లయ్య గుండాల సైదులు జంపాల రమేష్ సామ వెంకటరెడ్డి లింగారెడ్డి నారాయణరెడ్డి రవీందర్ రెడ్డి నవీన్ గణేష్ ఆర్మీ రవి తదితరులు పాల్గొన్నారు.

**రాజారంలో ఘన స్వాగతం:** రాజారామ్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే కుమార్తె దీప్తికి ఆ గ్రామస్తులు కొప్పుల ఉపేందర్ రెడ్డి బాణాల మధుసూదన్ రెడ్డి బాలకృష్ణ గౌడ్ ల ఆధ్వర్యంలో కోలాట నృత్యంతో ప్రజలు పూలజల్లులతో ఘన స్వాగతం పలికారు.





## నిబంధనల ఉల్లంఘనపై కొరడా..

### 200 వాహనాలు సీజ్ చేసిన ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు

ఖమ్మం క్రైం, కెరటం న్యూస్

రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న 200 వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపి సారంగపాణి తెలిపారు. జిల్లా కేంద్రంలోని పలు కూడళ్లలో గత నాలుగు రోజులుగా ట్రాఫిక్ పోలీసులు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌తో లైసెన్సు,నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలు సీజ్ చేసి జరిమానా విధిస్తున్నారని తెలిపారు. అనంతరం కౌన్సిలింగ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ తీసుకొని వచ్చిన వారికి వాహనాలను తిరిగి అప్పగిస్తునట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు ముందు, వెనుక వైపు నంబర్ ప్లేట్ కలిగి ఉండాలన్నారు. ఇకపై తరచూ తనిఖీలు నిర్వహిస్తామని నంబర్ ప్లేట్ లేకున్నా వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. స్టైల్, వెరైటీ, ఫ్యాషన్ పేర్లతో తమ బైక్‌లకు కంపెనీ ఇచ్చిన సైలెన్సర్లను మార్చి న్యూసెన్స్ క్రియేట్ చేసే వారిపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా ఇటీవల సైలెన్సర్స్ విక్రయించే షాపులు,సైలెన్సర్స్ బిగించే మెకెనిక్ షాపుల యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. సైలెన్సర్ల నుంచి వచ్చే శబ్దాలు వల్ల తోటి వాహనదారులు, స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కొన్ని సయయాల్లో కంట్రోల్ తప్పి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితులను కల్పించే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ఆశోక్, ఎస్సై రవి పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే

# కందాల చేయూత

### పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కుమార్తె దీప్తి

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఆపదలో ఉన్నవారికి ఆదుకోవడమే కందాల చేయుట కార్యక్రమం అని పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి కుమార్తె దీప్తి అన్నారు మంగళవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మృతి చెందిన 22 కుటుంబాల సభ్యులను పరామర్శించి వారి బాగోగులు తెలుసుకొని మీ కుటుంబాలకు మా కుటుంబ సభ్యులు అండగా ఉన్నామంటూ మనోధైర్యం కల్పించి కుటుంబ సభ్యులకు ఒక్కో కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థికంగా అందించారు ఏ కష్టం వచ్చినా క్యాంపు కార్యాలయానికి రావాలని సూచించారు తన తండ్రి చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పేదలకు అండగా ఉంటుందని చెప్పారు.పైనంపల్లి జంపాల సత్తేమ్మ,జిల్లపల్లి లింగయ్య,తాళ్ళపల్లి సత్తేమ్మ, మొరపాక మహేశ్వరి వాంకుడోత్ తండా వాంకుడోత్ చాప్లీ ధరావత్ తండా ధరావత్ దస్రు జూపేడ బొల్లికొండ మల్సూర్, నూకల నర్సిరెడ్డి,బొల్లికొండ కోటమ్మ, పూజల రాములమ్మ బచ్చోడు తండాలిధరావత్ పులమ్మ, దుబ్లో, గుగులోత్ వీరన్న, భూక్యా బాల్యా బచ్చోడు అడెపు లింగయ్య,బల్లెం రామస్వామి,గుండమల్ల వీరనాగమ్మ, తోట నర్సయ్య, నందిపాటి లింగమ్మ, విశాల్, వీరమ్మ, రామన బోయిన క్రిష్ణమ్మ కుటుంబాలను పరామర్శించి, ఓదార్చి, మనో ధైర్యాన్ని కల్పించిన పాలేరు ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి కుమార్తె దీప్తి ఈ 22 కుటుంబాల సభ్యులకు రూ.10,000/- చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడమంగీలాల్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోయిన వీరన్న సర్పంచులు పాష బోయిన శైలజ బాణాల మధుసూదన్ రెడ్డి బోడ బిక్షం బిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి ఆర్ బాలకృష్ణ గౌడ్ ఆర్మీ రవి బోడ మంచా నాయక్ పాల్గొన్నారు.





వనం నాగయ్య, కెరటం న్యూస్

**2015లో రూపుదిద్దుకుని** అద్భుత ఫలితాలు సాధిస్తూ పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడంలో టీఎస్ఐపాస్ (తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టు ఆమోదం మరియు స్వయం ధృవీకరణ వ్యవస్థ) సరికొత్త విప్లవాన్ని సృష్టిస్తోందనీ, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కలెక్టర్ వీపీ గౌతమ్, ప్రజాప్రతినిధుల సహకారంతో ఖమ్మం జిల్లాలో గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ (జీఎం) అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో అమల్లోకి వచ్చిన టీఎస్ఐపాస్‌ను కేంద్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంక్ సమన్వయంతో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రపంచ స్థాయిలో తెలంగాణకు అత్యుత్తమ ర్యాంకు రావడం మనందరికీ గర్వకారణమని డీఐసీ జీఎం అజయ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. కాగా ఖమ్మం జిల్లాలో టీఎస్ఐపాస్ ద్వారా ఇప్పటి వరకూ రూ.1300 కోట్ల పెట్టుబడులతో 925 యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి 11వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని ఆయన తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక ప్రగతిలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన టీఎస్ఐపాస్ సాధించిన ప్రగతి గురించి జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం అజయ్‌కుమార్ 'కెరటం న్యూస్'తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన వివరాలు ఆయన మాటల్లోనే...



# పరిశ్రమల స్థాపనలో సరికొత్త విప్లవం టీఎస్ఐపాస్

## మంత్రి పువ్వాడ, కలెక్టర్ వీపీ గౌతమ్, ప్రజాప్రతినిధుల సహకారంతో జెట్ స్పీడ్‌తో తెలంగాణ పారిశ్రామిక ప్రగతి

- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రపంచ స్థాయిలో తెలంగాణకు అత్యుత్తమ ర్యాంకు
- జిల్లాలో రూ.1300 కోట్ల పెట్టుబడులతో 925 యూనిట్లకు అనుమతులు
- 11వేల మందికి ఉపాధి అవకాశాలు
- కెరటం న్యూస్ ప్రత్యేక ఇంటర్వ్యూలో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం అజయ్‌కుమార్

### తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన టీఎస్ఐపాస్..

పరిశ్రమల స్థాపనలో నూతన ఒరవడిని సృష్టించి మరెక్కడా లేని విధంగా విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన తెలంగాణ రాష్ట్రంలో అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయని జీఎం అజయ్‌కుమార్ వెల్లడిరచారు. గతంలో మాదిరిగా పరిశ్రమలు స్థాపించే వారు అనుమతుల కోసం ఎలాంటి ఇబ్బంల్లేకుండా ప్రభుత్వం 2015లో తీసుకొచ్చిన టీఎస్ఐపాస్ సింగిల్ విండో విధానం అమల్లోకి తెచ్చిందన్నారు. పూర్తిగా ఆన్‌లైన్ విధానంతో ఎలాంటి ఆల స్యం లేకుండా దరఖాస్తు దారే అనుమతులు తెచ్చుకునేలా విధానాన్ని రూపొందించినట్టు తెలిపారు. ఈ వ్యవస్థతో మొత్తం 27 ప్రభుత్వ శాఖల పరిధి లోని 38రకాల సేవలు సింగిల్ విండో విధానంలో లభిస్తున్నాయనీ, ఫలితంగా 15రోజు ల్లోనే అనుమతులు లభిస్తున్నా యని జీఎం అజయ్‌కుమార్ అన్నారు. ఆన్‌లైన్‌లో అనుమతులతో పాటు దరఖాస్తుదారుని మొబైల్ నెంబర్, ఈ మెయిల్‌కు పురోగతి సమాచారం ఎప్పటికప్పుడు అందజేస్తున్నామని తెలిపారు. ఫలితంగా దరఖాస్తుదారుడు తన దరఖాస్తు పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలు కలుగు తుందన్నారు.

### జిల్లాలో రూ.1300 కోట్ల పెట్టుబడులతో 925యూనిట్లకు అనుమతులు..

ఖమ్మం జిల్లాలో టీఎస్ఐపాస్ ద్వారా 2015 నుండి 2023 జూన్ వరకూ రూ.1300 కోట్ల పెట్టుబడులతో 925 యూనిట్లకు శరవేగంగా అనుమతులు ఇచ్చామని తెలిపారు. 925 యూనిట్ల ద్వారా జిల్లాలో సుమారు 11వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే వీలుకలిగిందన్నారు.రాష్ట్రంలో పరిస్థితులు గురించి చెప్పాలంటే 2015నుండి టీఎస్ఐపాస్ అమలులోకి వచ్చిన నాటినుండి ఇప్పటి వరకూ రూ.2,64,956 కోట్ల పెట్టుబడులతో ఏకంగా 23,188 యూనిట్ల(పరిశ్రమలు)కు అనుమతులు ఇచ్చినట్టు తెలిపారు. ఫలితంగా రాష్ట్రంలో 17,77,987 మందికి ఉపాధి అవకాశాలు కల్పించే వీలు కలిగిందన్నారు. టీఎస్-ఐసాస్ ఒక సంపూర్ణమైన ఇంటిరాక్టివ్ ఆన్లైన్ వ్యవస్థ అనీ, మెగా ప్రాజెక్టులకు (అనగా రూ.200 కోట్లు ఆపైన పెట్టుబడి లేదా 1000 మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలు) గరిష్టంగా 15 రోజులలో, ఇతర పరిశ్రమలకు గరిష్టంగా 30 రోజులలో అనుమతులు ఇవ్వబడతాయని తెలిపారు. నిర్ణీత సమయంలో అనుమతులు ఇవ్వనియెడల, అందుకు బాధ్యులైన అధికారులకు జరిమాన విధించబడుతున్నదని గుర్తుచేశారు. నిర్ణీత సమయములో లభించని అనుమతులను డీమ్డ్ గా పరిగణించి అనుమతులు ఇవ్వబడతాయని తెలిపారు. పూర్తి ఆన్లైన్ విధానములో ఏ ఒక్క అధికారిని కలువవలసిన అవసరం లేని కారణముగా ఇది ఎటువంటి అవినీతికి ఆస్కారము లేని వ్యవస్థగా జీఎం అజయ్‌కుమార్ అభిప్రాయపడ్డారు.

### టీ ఐడియా, టీ ప్రైడ్, పథకాలు జిల్లాకు వరం..

టీఎస్ఐపాస్‌తో పాటు టి-ఐడియా పథకం కూడా అమ ల్లో ఉందన్నారు. 01-01-2015 నుండి ఉత్పత్తి ప్రారంభిం చిన పరిశ్రమలకు 5 సంవత్సరముల పాటు రాయితీలు టీ-ఐడియా పథకం క్రింద ప్రకటించిందని అన్నారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమ స్థిర పెట్టుబడిపై 15శాతం చొప్పున రాయితీ రూ.20 లక్షలు మించుకుండ మరియు అదనముగా మహిళా పారిశ్రామిక వేత్తలకు 10శాతం చొప్పున రాయితీ రూ.10 లక్షలు మించకుండా. పరిశ్రమల కొరకు కొనే, లీజు తీసుకునే భూమి, భవనముల యొక్క స్టాంపు డ్యూటీ, ట్రాన్స్ఫ ర్ డ్యూటీపై 100శాతం రాయితీ ఉందన్నారు. దీంతో పాటు టి-ప్రైడ్ పథకం కూడా అమల్లో ఉందన్నారు. షెడ్యూల్ కులము, షెడ్యూల్ తెగల వారికి ప్రత్యేక పారిశ్రామిక ప్రోత్సా హక రాయితీ పథకం (టి-ప్రైడ్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.యం.ఎస్.నెంబర్ 29, పరిశ్రమల, వాణిజ్యశాఖ తేది: 29-11-2014 ద్వారా రాయితీలు ప్రకటించిందని జీఎం అజయ్‌కుమార్ తెలిపారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమ స్థిరపెట్టుబడిపై 35శాతం చొప్పున రాయితీ రూ.75 లక్షలు మించకుండా.. ఆ అదనముగా మహిళా పారిశ్రామికవేత్తలకు 10శాతం చొప్పున రాయితీ. రూ.10 లక్షలు మించకుండా. షెడ్యూల్ తెగలకు అదనముగా షెడ్యూల్ ఏరియాలో పెట్టే పరిశ్రమల స్థిరపెట్టుబడిపై 5శాతం రాయితీ కలిపి మొత్తం రూ.75 లక్షలు మించకుండా. పరిశ్రమల కొరకు కొనే మరియు లీజు తీసుకునే భూమి, భవనముల యొక్క స్టాంపు డ్యూటీ, ట్రాన్స్ఫర్ డ్యూటీ పై 100శాతం తిరిగి పొందే రాయితీ అవకాశం ఉందన్నారు.

### పీఎంఈజీపీ పథకంలో వేగం..

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు భారత ప్రభుత్వం 2008లో పిఎంఈజిపి ఉపాధికల్పనా పథకాన్ని ప్రారంభించిందని జీఎం అజయ్‌కుమార్ తెలిపారు. ఈ పథకం క్రింద సూక్ష్మ తరహా పరిశ్రమల స్థాపించుటకు అవకాశము ఉందన్నారు. ఈ పథకంలో బ్యాంకు ఋణం ద్వారా స్థాపించిన తయారీ మరియు సేవారంగ పరిశ్రమలకు 15శాతం నుండి 35శాతం వరకు ప్రభుత్వం తరుపున మార్జిన్ మని లభిస్తుందన్నారు. దీనిని డి.బి.సి., కె.వి.ఐ.బి. కె.వి.ఐ.సి.లు జిల్లా స్థాయిలో అమలు చేస్తున్నారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారు దీనికి అర్హులనీ, తయారీ రంగ పరిశ్రమలు రూ.50 లక్షల లోపు, సేవారంగంలో స్థాపించే పరిశ్రమకు రూ.20 లక్షల లోపు ఉండాలని తెలిపారు. మిగతా వివరాలకు జిల్లా పరిశ్రమల కేంద్రంను సందర్శించాలని జీఎం అజయ్‌కుమార్ సూచించారు.

# తెలంగాణ పక్షాన కేంద్రంపై అవిశ్వాస తీర్మానం

- **అవిశ్వాస చర్చలో కేంద్ర వైఫల్యాలను ఎండగడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రగతిని వివరిస్తాం**
- **బీఆర్ఎస్ లోక్ సభ పక్షనేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు**

న్యూఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్

కేంద్రంలోని మోడీ సర్కారుపై తెలంగాణ ప్రజలు విశ్వాసం కోల్పోయారని అందుకే రాష్ట్ర ప్రజల పక్షాన బీజేపీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఇచ్చామని బీఆర్ఎస్ లోక్ సభ పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు కేంద్రంపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై లోక్ సభలో నేటి నుండి చర్చ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ రోజు దేశంలో జరుగుతున్న మణిపూర్ అంశం ఒక్కటే కాకుండా కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో అన్ని అంశాల్లో పూర్తి స్థాయిలో విఫలమైందని ఆయన తెలిపారు. తొమ్మిదేళ్ల



పాలనలో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుండి అందిన సహాయం శూన్యం అన్నారు. రాష్ట్రంపై చిన్న చూపుతో రాష్ట్ర ప్రజల పై కక్ష్య సాధింపుగా కేంద్రం వైఖరి ఉందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో జిల్లాకో నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఒక్క పాఠశాల కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. అలానే రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాల కూడా మంజూరు చేయలేదని రాష్ట్ర ప్రభుత్వమే మెడికల్ కళశాలలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. విభజన చట్టంలో పేర్కొన్న హామీల అమలు విషయంలో కూడా కేంద్రం రాష్ట్రానికి మొండి చేయి ఇస్తుందన్నారు. కరోనాలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఆగకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు, రైతులకు అండగా నిలిచారని గుర్తు చేశారు. కేంద్రం సహకరించకున్న కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని స్పష్టం చేశారు. సభలో జరిగే అవిశ్వాస తీర్మానం చర్చ లో బీఆర్ఎస్ పార్టీ నుండి రాష్ట్ర ప్రజల వాణిని వినిపిస్తామని తొమ్మిదేళ్లలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరిస్తామని ఎంపీ నామ చెప్పారు.

# గృహలక్ష్మి పథకం గడువు ఆగస్ట్ 31వరకు పొడిగించాలి



- **నిబంధనలు మార్చాలి**
- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

ఖమ్మం, ఆగస్ట్ 8, కెరటం న్యూస్

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకొనే తుది గడువును ఆగస్ట్ 31 దాకా పొడిగించాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేవలం 3రోజులే గడువు నిర్ణయించటం వలన ఎక్కువ మంది పేదలు అవకాశాన్ని కోల్పోతారని, నిజంగా ప్రజలకు మేలు చేయదలచుకుంటే మూడు రోజుల గడువు ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం చెప్పినట్లు దరఖాస్తుకు కావాల్సిన గుర్తింపు కార్డులన్నీ సమర్పించాలంటే సాధ్యం కాదన్నారు. మహిళ పేరుతో స్థలం వుంటేనే పథకం వర్తిస్తుందనే నిబంధన సరికాదన్నారు. అర్హులైన పేదలకు స్థలం ఎవరి పేరుతో వున్నా పథకాన్ని వర్తింప చేయాలని లేదంటే భర్త పేరుతో వున్న స్థలాన్ని భార్య పేరుతో మార్చుకొనే అవకాశం అయినా యివ్వాలన్నారు. దరఖాస్తులు స్వీకరించటానికి ప్రత్యేక కౌంటర్లు, యంత్రాంగం ఉండాలన్నారు. ఆదాయ,కుల ధృవీకరణ పత్రాలు యివ్వటానికి తహశీల్దార్ కార్యాలయాలలో ప్రత్యేక సిబ్బందిని నియమించాలని ఆయన కోరారు.

# పౌర హక్కుల కోసం పోరాడిన జహీర్ అలీఖాన్‌కు జోహార్లు

- **తెలంగాణ అమరుల స్తూపం వద్ద నివాళులర్పించిన వివిధ ప్రజాసంఘాల ఉద్యమ నాయకులు**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



పీడిత ప్రజల కోసం, పౌర హక్కుల కోసం, ప్రజాస్వానికి తెలంగాణ కోసం నిరంతరం పోరాడి నిలబడిన వ్యక్తి. తుది శ్వాస వరకు హక్కుల కోసం మత ఉన్మాదానికి వ్యతిరేకంగా, ప్రజలపై జరుగుతున్న అన్ని రకాల దాడులను ఎప్పటికప్పుడు ప్రశ్నించే గొంతు ముఖ్యంగా మైనార్టీలుగా ఉన్న ముస్లింలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారు తెలంగాణ ఉద్యమంలో అనేకమందిని ఉద్యమం వైపు నడిపించారు. నిన్న గద్దర్ అన్నకు అత్యంత స్నేహితుడైన తను అంతిమయాత్రలో చివరి వరకు ఉండి అస్తవ్యస్తతకు గురై తొలి శ్వాస విడిచారు. వారి యొక్క ఉద్యమ స్ఫూర్తిని పోరాటపటమను ప్రతి ఒక్కరూ ముందు తీసుకపోవడమే వారికి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమానికి దేవిరెడ్డి విజయ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, ప్రసేన్, గుంతేటి వీరభద్రం, డాక్టర్ కె వి కృష్ణారావు, ఖదీర్, చిర్ర రవి, ప్రభాకర చారి, అబ్దుల్ రెహమాన్,జావద్, షేక్ నజీమా, పేల్లూరి విజయ్ కుమార్, కాసిం, జమాలుద్దీన్, తేల్లూరి వెంకట్, శ్రీను, పాగి వెంకన్న తదితరులు నివాళులర్పించారు.

# రవాణా రంగం కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలి

- **రవాణా శాఖ అధికారి తోట కిషన్‌రావుకి వినతిపత్రం అందజేత**
- **ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు వై.విక్రమ్**

ఖమ్మంటౌన్, ఆగస్టు08-కెరటం న్యూస్:

రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్-సీఐటీయూ) జిల్లా కార్య దర్శి జిల్లా ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా లక్ష మంది రవాణా రంగంలో పనిచేస్తున్నారని నిత్యం ప్రమాదాలకు గురవుతూ చనిపోతున్నారని, గంటకు 17 మంది డ్రైవర్లు, కార్మికులు, ప్రజలు రోడ్ ప్రమాదంలో చనిపోతున్నారని తెలియజేశారు. కుటుంబాలు రోడ్డున పడుతున్నాయినీ ఆవేదన వ్యక్తంచేశారు.నూతన మోటార్ వాహన చట్టం -2019 కార్మికులకు తీవ్ర నష్టం చేసేవిధంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని ఉపసంహరించే వరకు కార్మికులు పెద్ద ఎత్తున పోరడాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల కోసం భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలనీ పిలుపునిచ్చారు. అట్లాగే రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అధిక పెనాల్టీలు చార్జీలు తగ్గించాలని ఇన్సూరెన్స్, ఫిట్నెస్, గ్రీన్ టాక్సీ చార్జీలు తగ్గించాలని, తదితర డిమాండ్ల పైన ఆగస్టు 8న, ఖమ్మం రవాణా శాఖ అధికారి తోట కిషన్ రావుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు వై విక్రమ్, జిల్లా ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షులు రాందాస్ నాయకులు, రవీందర్ నరసయ్య, నాగేశ్వరావు అక్బర్ పాల్గొన్నారు.





# పాలేరు నియోజవర్గంలో రాంరెడ్డి శ్రీచరణ్ రెడ్డి పర్యటన

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఖమ్మం రూరల్ మండలం జలగం నగరానికి చెందిన. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్.కె హుస్సేన్ కుమారుడు. ఎస్ కే జానీ మియా అనారోగ్య కారణంగా మరణించారు. కావున వారి చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి మనోదర్యాన్ని కల్పిస్తూ. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సీనియర్ నాయకు తీర్థల మాజీ సర్పంచ్ బోడ వెంకన్న. యరబోలు శ్రీను. కందుకూరి వెంకటనారాయణ. బానోత్ హరినాథ్. భూక్యా సురేష్ నాయక్. కిషోర్. మోషిన్. సోను. లాలు. దాసరి వెంకటనారాయణ.బెల్లంకొండ కిరణ్. సంకీరీత్ రెడ్డి రమేష్ నాయక్.కిరణ్ రమేష్ .వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటికి పదవిపై మైనార్టీల హర్షం

### క్యాంపు కార్యాలయంలో ఘన సన్మానం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ గా నియమితులై ఇటీవలె బాధ్యతలు స్వీకరించిన ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మియాభాయ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పొంగులేటికి పదవి రావటం హర్షనీయం అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగరంలోని పలు డివిజన్లకు చెందిన మైనారిటీ నాయకులు యాకుబ్ భాయ్, నసీముద్దిన్, ఇసూబ్ ఖురేషి, గఫూర్, హైదర్ అలీ, మహ్మద్ అలీ, సర్వర్, సాద్, ఇర్ఫాన్, అఫ్జలుద్దీన్, అజీజ్, అంజద్ తదితరులున్నారు.



# మంత్రి పువ్వాడ డ్రైవర్ తండ్రి వెంకటేశ్వర్లు మృతి పట్ల సంతాపం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు కాన్వాయ్(బుల్లెట్ ప్రూఫ్) కార్ డ్రైవర్ ఇంటురి రమేష్ తండ్రి ఇంటూరి వెంకటేశ్వర్లు(76) మృతి పట్ల మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు సంతాపం వ్యక్తం చేశారు. మమత ఆసుపత్రిలో ఉంచిన ఆయన భౌతికాయాన్ని మంత్రి సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రమేష్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

